కథ

రూ. 3,000 ప్రత్యేక బహుమతి పొందిన కథ



# గొప్ప మాలచ్చిమి

శ్రీమూ సుభద్రాదేవి

‘‘ఏందయ్యా నెలరోజుల సంది రాత్రి పగలూ అదే ఆలోచన! ఏందీ బాధ? పన్లేదనేనా?’’ భర్త నారాయణ భుజం మీద చెయ్యేసి ప్రేమగా అంది వెంకట లక్ష్మి. దిగులు కొంతా, పేదరికం కొంతా పీల్చేసుకుందేమో పాలిపోయి చిక్కిపోయిన భార్యని చూస్తుంటే జాలి కలిగింది నారాయణకి.





''ఏదో ఉద్ధరించి తలకెత్తుకుంటానని నమ్మి ఉన్న కొంపా, అరెకరం భూమి అమ్ముకుని నేను గల్ఫ్ దారి పట్టాను. నగరంలోనైతే ఫోన్లోనైనా కుశలం తెలుసుకోవచ్చనీ, నాలుగిళ్ళల్లో పని చేసుకోవచ్చనీ పిల్లలతో సహా నువ్వు పట్నం వచ్చి కాలం గడుపుతున్నావు. నమ్ముకున్న పనిపోయి చావు తప్పి కన్ను లొట్ట పోయినట్టు నేను ఖాళీ చేతుల్తో ఉన్న పళాన తిరిగి వస్తిని. నెల రోజుల నుండి ప్రయత్నించినా ఏ పనీ దొరకట్లేదు. ఆటో అద్దెకి తెచ్చి తిప్పితే సంపాదించింది అద్దెకు పోగా ఏం మిగలట్లే. ఎట్టాగో ఏందో తెల్వటంలే'' మోకాళ్ళలో ముఖాన్ని దాచుకున్నాడు.

''అప్పుడే గుబులైతే ఎట్లా? కష్టపడేటోళ్ళకి ఏదైనా పని దొరుకుద్ది. దిగులుపడి మనాది పెట్టుకోమాక. దా, జరంత బువ్వ తిని పో'' తన దిగులున్ని గుండెల్లో దాచుకుని వెంకటలక్ష్మి భర్త చెయ్యి పట్టుకు లేవదీసింది.

రెణ్ణెల్లు మూడు నెలలూ దాటుతూనే వున్నాయి. నారాయణకి దిగులు వదల్లేదు. తనతో పాటు గల్ఫ్‌నుంచి తిరిగి వచ్చిన మిత్రుల్ని కలుస్తూ ఏ రకంగా ఆర్థికంగా కూలిపోయిన కుటుంబాన్ని మళ్ళీ పైకి తేవాలో తెలియక ఆలోచనలు సాగిస్తూనే వున్నాడు. ఆలోచనలతోనే రోజులు గడిచిపోతున్నాయి. గల్ఫ్‌లో సంపాదన బాగానే ఉండేది. కొంత భార్యకి పంపినా దర్జాగా కాలం గడిచిపోయేది. పాస్‌పోర్టు చెకింగులు జరిగి అక్కడ ఉండటానికి వీలు లేదని, పనీ ఇవ్వక తిప్పి తిప్పి బలవంతాన ఉన్న పళాన పంపించేశారు.

ఇప్పుడు ఇలా పైసలకి తడుముకుంటూ గడపటం చిరాకుగా ఉంటోంది నారాయణకి. మళ్ళీ అంతలోనే భార్యా పిల్లల మీద జాలితో గుండె గుబులౌతోంది. తీరని ఆర్థిక సమస్యలు, భద్రత లేని పని, తెగని ఆలోచనలతోనే రోజులు గడుస్తున్నాయి.

ఓ రోజు చంటి పిల్లకి ఒళ్ళు బాగోక, అద్దెకి ఆటో తెచ్చుకోవడానికి పోలేక పోయాడు. బజార్లోకి పోతే ఏదన్నా కూలి పనైనా దొరుకుతుందేమోనని రోడ్డున పడి నడవసాగాడు. గల్ఫ్‌లో తనతో పాటే పని చేసి చివరికి తనతోనే ఇంటి దారి పట్టిన మిత్రుడు మల్లేశు, దారిలో కలిశాడు. విషయం అంతా తెలుసుకుని, ''నారాయణా! నేను ఓ నెల్రోజుల పాటు ఊరికి పోయేదుంది. గల్ఫ్ నుంచి వచ్చినప్పటి సంది తమ్ముని ఆటో నడుపుతున్నా, ఈ నెలరోజులూ ఆ ఆటో నువ్వు నడుపు. ఓనరుకి ఇచ్చినంత ఈయనకవసరంలే, కొంత తగ్గించే ఇవ్వు. ఏమంటావ్ భాయ్'' ప్రేమగా అన్నాడు.

దేవుడు ప్రత్యక్షమైనంత సంతోషం కలిగింది నారాయణకు.

## చెన్నై బీచ్‌లో జ్యోతిక పరుగులు

నెంబర్ వన్ హీరోయిన్‌గా తమిళ చిత్రరంగంలో ఓ వెలుగు వెలిగి, ప్రముఖ హీరో సూర్యని పెళ్ళి చేసుకుని, ఇల్లాలిగానే కాదు, తల్లిగా కూడా సెటిలయిపోయిన జ్యోతిక మళ్ళీ కెమెరా ముందుకు వచ్చిందంటే విశేషమే! ఇటీవలే చెన్నై బీచ్‌లో ఆమె షూటింగ్‌లో పాల్గొంది. అయితే అది సినిమా షూటింగ్ కాదు, ఓ డాక్యుమెంటరీ చిత్రం షూటింగ్. ఈ డాక్యుమెంటరీ చిత్రాన్ని జ్యోతిక భర్త సూర్య స్వయంగా నిర్మిస్తున్నారు. పిల్లలకు చదువు పట్ల సరయిన అవగాహన కల్పించేందుకు తమిళనాడు ప్రభుత్వం కోసం ఆయన ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి ప్రియ.వి. దర్శకత్వం వహిస్తుండగా హారీష్ జైరాజ్ సంగీతాన్ని అందిస్తున్నారు. కె.వి. ఆనంద్ ఫోటోగ్రఫీని సమకూరుస్తుండగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం, రాజీవ్ మీనన్‌లు ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ వ్యవహారాలు చూస్తున్నారు. ఏది ఏమైనా ఇంత మంది మహామహులు ఓ మంచి పని కోసం ఒక్కటయ్యారంటే అభినందనీయమే!

సంభ్రమంగా మిత్రుణ్ణి చూస్తూ ''నిజమేనా, మరి మల్ల నువ్వు ఎప్పుడు తిరిగొస్తావు? ఏ ఊళ్ళనన్న పని దొరికిందా?'' ప్రశ్నల వర్షం కురిపించాడు.

''నాకు దొరకలే, మా ఆడదానికి దొరికింది'' మెల్లగా అన్నాడు.

''ఏంది మల్లేశు? పనేంది? '' కుతూహలంగా అడిగాడు. కొంచెం సేపు మాట్లాడకుండా ఊరుకుని ఆలోచనలో పడ్డాడు మల్లేశు. మిత్రుడికి చెప్పటానికి మొహమాట పడ్డాడు.

''ఏంది భాయ్ నాకాడ దాపరికాలా'' అడిగాడు నారాయణ.

''మరేం లే నారాయణా! అయితే ఈ సంగతి ఏడా అనబోకు'' అన్నాడు మెల్లిగా మల్లేశు. ''నేనెవరికి చెప్తా'' మల్లేశు చేతిలో చెయ్యేశాడు ప్రేమగా చూస్తూ నారాయణ.

''విదేశాల్లో బిడ్డలు లేనోళ్ళు గుజరాత్‌లోని ఓ ఊళ్ళో హాస్పిటల్‌కి వస్తున్నారంట. ఆ ఆస్పటల్‌లో కనటానికి ఇష్టమున్న ఆడోళ్ళ కడుపులోకి ఇంజక్షన్లతో పిండాన్ని పంపి గర్భం వచ్చేలా చేస్తారట. తొమ్మిది నెలలూ మోసినందుకు, పిల్లల్ని కన్నందుకు మస్తు డబ్బు ఇస్తారట! నా తమ్ముడు తన పెళ్ళాన్ని అక్కడికి తీసుకెళ్ళాడు. అక్కడే ఏదో ఖార్ఖానాలో పనిచేసుకుంటూ ఆడే వుండిపోయాడు. కడుపుతో ఉండి కనేవరకూ డాక్టర్లు చూసుకుంటారట. తిండీ బట్టా అన్నీ వాళ్ళే ఖర్చు పెట్టుకుంటార్ట. నాకు కూడా చెప్పాడు. ఇది బాగానే తోచింది. తొమ్మిది నెలలు బిడ్డ సంచిని అద్దెకి ఇచ్చినట్లు అనుకోవాల అంతే..''

''ఇదేందిరా మల్లేశు. ఎవడి బిడ్డనో...'' ఏమనలేక ఆగిపోయాడు నారాయణ.

''మనం తల తాకట్టుబెట్టుకుని ఏ దేశాల్లోనో ఎవడెవడికో ఊడిగం చెయ్యల్లే, గట్లే అనుకోవాల మల్లా''

నారాయణ ఏమీ మాట్లాడలేదు.

''బిడ్డని కనేవరకూ తల్లిని కళ్ళల్లో పెట్టుకు చూస్తారంట. బిడ్డ ఆరోగ్యంగా పుట్టే వరకూ ఆడవాళ్ళదే బాధ్యత. తర్వాత వాళ్ళు బిడ్డని తీసుకుపోతారు. లేకపోతే మరి కొన్నాళ్ళు తల్లి దగ్గర ఉంచుతారట. అన్నీ సవ్యంగా అయినంక బిడ్డని మోసి కన్నందుకు రెండు లక్షలపైన సొమ్ము ఇస్తారట'' మల్లేశ్ కళ్ళల్లో మెరుపుని నారాయణ ఆశ్చర్యంగా చూశాడు.

''ఎంత?'' నమ్మశక్యం కాక రెట్టించాడు.

''రెండు లక్షలు!'' నొక్కి చెప్పాడు మల్లేశు.

''ఎంతైనా...'' నసిగాడు. ''అయినా నాకు తెల్వక అడుగుతున్నా ఆ పనికి ఆ దేశాల్లో ఎవరూ దొరకట్లే?'' అనుమానంగా అన్నాడు.

''ఇక్కడోళ్ళు చవగ్గా దొరికారన్న మాట'' గొంతులో నిరసన ధ్వనించింది.

''అంతేమరి. అక్కడోళ్ళు అడిగినంత ఇవ్వనక్కర్లేదని ఈడనుండి ఎగేసుకుపోతున్న సదువుకున్నోళ్ళనీ, మనలాటి సదువులేనోళ్ళనీ పిలిచి మరీ చవగ్గా చాకిరీలు చేయించుకుంటున్నారు. అట్లే ఇదీను. మనం గల్ఫ్ పోతలే ఏ పని దొరికితే అది చేయనీకి'' నిర్లిప్తంగా అన్నాడు మల్లేశు.

''అదీ నిజమేలే..అయితే ఎప్పుడు పోతున్నవ్?' అడిగాడు నారాయణ.

రెండు వారాల కిందట తమ్ముడు ఆడ వదిన పేర్ని రిజిష్టరు చేసి ఫాం పంపాడు. ఈ వారంలో

రమ్మన్నరు. పరీక్షలన్నీ చేసి ఆరోగ్యంగా ఉందని నిర్ణయించుకున్నాక గర్భం వచ్చేలా చేస్తారట. అన్ని దినాలు మాకూ వసతి చూపుతారు. అంతా బాగ యినాక నేను వచ్చేస్త. తర్వాత ఏ నెల రోజులకో పోయి చూసి రావచ్చు'' అన్నాడు మల్లేశు.

''మరి నీ పిల్లలు?'' ప్రశ్నార్థకంగా చూస్తూ అడిగాడు నారాయణ.

''మా అమ్మ, అన్నా ఊర్ల ఉన్నారు గందా ఆడకి తోలిస్తున్నా, సర్లే చీకట్లనే వచ్చి ఆటో తీసుకుపో'' అన్నాడు మల్లేశు. కృతజ్ఞత కళ్ళలో మెరుస్తుండగా ఆత్మీయంగా మల్లేశు చేతులు పట్టుకుని వదిలాడు నారాయణ.

ఆ రోజు పని వెతుక్కోవాలనిపించక ఇంటి దారి పట్టాడు నారాయణ. ఆటో లేకుండా తొంద రగా తిరిగి వచ్చిన భర్తని ఆశ్చర్యంగా చూసింది వెంకటలక్ష్మి. ఆమెను పై నుంచి కింది వరకూ పరిశీ లనగా చూస్తూ లోపలికి నడిచాడు.

మర్నాడు ఉదయమే వెళ్ళి మల్లేశు ఇంటి నుంచి ఆటోని తీసుకువచ్చాడు. ఆటో చేతిలో ఉండే సరికి రాత్రీ పగలూ బేరాలు చూసుకునేసరికి నారాయణకి చేతిలో పైసలు గలగల్లాడాయి. మల్లేశు చెప్పిన విషయం మాత్రం అతన్ని వెంటాడుతూనే వుంది.

ఆటో సంగతి అడిగిన వెంకటలక్ష్మికి మల్లేశు ఊరెడుతూ తనకి ఆటో కొన్నాళ్ళు అప్పగించినట్లు చెప్పాడు.

ఆలోచించగా ఆలోచించగా మల్లేశు తీసుకున్న నిర్ణయం సబబుగానే తోచింది నారాయణకి. వెంకటలక్ష్మిని కూడా తీసుకెళ్తేనో అనే ఆలోచన బుర్రని తొలుస్తోంది.

ఆ రోజు బస్సులు 'బంద్' కావడంతో పైసలు చేతిలో బాగా పడ్డాయి. వస్తూ వస్తూ స్వీట్లు, పూలు, కోడి కూరా కొనుక్కుని ఇంటికి వచ్చాడు.

''ఏందయ్యో, ఉషారు మీదున్నావు'' అంది వెంకటలక్ష్మి అతను అందించినవి తీసుకుంటూ.

''ఈ రోజు మనకి పండగే వెంకటీ. బస్సుల బందు కదా బేరాల మీద బేరాలు'' నవ్వేడు నారా యణ. నారాయణ పిల్లలిద్దరూ స్వీటు తీసుకుని వాకిట్లో ఆడుకుంటున్నారు.

కోడి కూరకు కావాల్సిన గసాలా, కొబ్బరి మసాలాలు తీసుకొచ్చుకుని వెంకటలక్ష్మి సన్నికల్లు దగ్గర కూర్చొని మసాల నూరటం మొదలెట్టింది. నారాయణ చూపంతా ఆమె మీదే ఉంది. తనని ఒళ్ళంతా తడుముతోన్న భర్త చూపుని గమనించిన వెంకటలక్ష్మి ముసిముసి నవ్వుల్తో పనిచేసుకు పోతోంది.

భోజనాలయ్యాక పిల్లల్ని నిద్రపుచ్చి వాకిట్లో నులకమంచం మీద వెల్లకిలా పడుకుని చుక్కలు లెక్క పెడుతున్నట్లున్న నారాయణని చూసి '' ఏంద య్యో, అంత ఘనం ఆలోచన'' అంటూ వచ్చి ఆ పక్కనే నేల మీదే చతికిల పడింది వెంకటలక్ష్మి.

కొంత సేపు ఏమి మాట్లాడకుండా గమ్మునే ఉండి,'' వెంకటలక్ష్మీ నేనోటి చెప్తా వింటావా? ''

## రచయిత్రి పరిచయం



**స్వస్థలం:** విజయనగరం. కళాశాల విద్య వరకూ అక్కడే విద్యాభ్యాసం చేశాను. శీలా వీర్రాజుతో వివాహానంతరం హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గణితంలో, తెలుగులో పీజీ డిగ్రీలు చేశాను. బి.ఇడి శిక్షణ పొంది టీచర్‌గా పనిచేసి 2006లో ప్రధానోపాధ్యాయురాలిగా పదవీ విరమణ చేశాను. ఆకలి నృత్యం, మోళి, తెగినపేగు, ఆవిష్కారం, ఒప్పులకుప్ప, ఏకాంతసమూహాలు కవితా సంపుటాలు, దేవుడిబండ, రెక్కలచూపు కథా సంపుటాలు వెలువడ్డాయి. యుద్ధం ఒక గుండెకోత కవిత పుస్తకంగా వెలువడడంతో పాటూ ఆంగ్లానువాదంగా కూడా ప్రచురితమైంది. 1997లో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ధర్మనిధి పురస్కారం, 1999లో ఉత్తమ రచయిత్రి పురస్కారం అందుకున్నాను. డా.భార్గవీరావుతో కలిసి వందమంది కవయిత్రుల 'ముద్ర' కవితా సంకలనాన్ని వెలువరించాను. సాహిత్యంతో పాటూ లలిత సంగీతం, గృహాలంకరణ ఇష్టమైన అభిరుచులు. నాకథను బహుమతికి ఎంపికచేసిన నవ్య వీక్లీ-సి.పి.బ్రౌన్ అకాడమీ వారికి ధన్యవాదాలు.

– శీలా సుభద్రాదేవి

ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకున్నాడు నారాయణ.

''అదేందయ్యా నీ మాట నేనెన్నడు కాదన్నాను'' ప్రేమగా అంది.

మల్లేశు చెప్పినదంతా వివరంగా చెప్పాడు నెమ్మది నెమ్మదిగా నారాయణ.

''ఇంతకీ నువ్వనేదేందయ్యా'' అతను చెప్పిన విషయం జీర్ణం కానట్టు ముఖం అదోలా పెట్టి అను మానంగా చూసింది.

''నువ్వు..నువ్వు కూడా అందుకు.. ఒప్పు కుంటే..'' ఒక్కొక్క మాటనే తడుముకుంటూ అన్నాడు.

''ఛూc..నువ్వేనా ఆ మాటంది'' గభాలున లేవబోయింది.

''నా మాట ఇనుకోవే వెంకటీ! ఇంజక్షనుతోనే గర్భం వచ్చేలా చేస్తారటే. లేకపోతేనే మాత్రం అడు గుతానా. ఒక్క ఏడాది ఓపిక పడితే మస్తు పైసలు వస్తాయి. ఇందులో ఏవుంది. రంకుతనమా, ఏమ న్నానా? వాళ్ళకి పిల్లలు కావాల. మనకి పైసలు కావాల. ఏళ్ళకి ఏళ్ళు నేను గల్ఫ్‌లో ఉండి ఆడ నానా చాకిరీ చేయలే. ఇదీ అంతే అనుకోయే. తర్వాత ఓ కొంపో గోడో కొనుక్కుని మనం పిల్లలూ హాయిగా గడపొచ్చు. ఎంతకాలం కష్టపడితే ఇన్ని పైసలు కళ్ళచూడగలం. జరంత ఆలోచన చేయే..'' జాలిగా అడిగాడు.

ఒక నిమిషం ఆగి అంది వెంకటలక్ష్మి ''మనకో సమని పిల్లల్ని కనడానికే పురుడంటే మరో జల్మని నొప్పులు పడతాం. నెల తప్పిన కాణ్ణుంచి వాంతులు, తిప్పటం, నీరసం, సోయి లేకపోవడం తినలేక తిరగలేక నెలనెలా తిప్పలు పడి ఎట్లయి తేనేం కంటాం. తర్వాత పెరుగుతున్న పిల్లల ముచ్చట్లు చూస్తూ బాధ మరుస్తం. కానీ గిదేంది తొమ్మిది నెలలు ఎవరికోసమో..'' మరి ఆలోచించ లేకపోయింది.

ఆమె చేతుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు''త ప్పది లక్ష్మి మన పిల్లల్ని చదివియ్యాలంటే తప్పదు. అందుకోసమే.. ఆనాడు దేశాలు పట్టిపోతిని. కాని దేవుడు మంచిగా చూశ్శే. నేను ఖాళీ చేతుల్తో తిరిగొ చ్చిన ఇపుడు ఈ అవకాశాన్ని ఉపయోగించు కుందాం.. ఆలోచించే..వెంకటీ'' అరిచేతులన్ని నిమురుతూ ప్రేమగా అన్నాడు.

''ఒకవేళ పురిట్లో నాకేమన్న అయితే..'' భయం కళ్ళల్లోకి పాకింది.

''ఆ భయం అక్కర్లేదే తొమ్మిది నెలలూ కనే దాకా ఆడ డాక్టర్లు కళ్ళల్లో పెట్టుకుని చూస్తారట. మల్లేశు చెప్పిండు'' వెంకటలక్ష్మి మెత్తబడటం గమ నించి గుండెలకు హత్తుకున్నాడు.

''కానీ, పిల్లలు అన్ని దినాలు అందర్ని.. ఊరు కాని చోట'' దుఃఖం ముంచుకొచ్చి వెక్కుతూ అంది.

''మాయమ్మకి కబురంపుతా. నువ్వు తిరిగొచ్చే వరకూ మంచిగా చూసుకుంటం కదా. దిగులుపడకే..''

అయిష్టంగానే పిల్లల భవిష్యత్తుని కళ్ళల్లో కల లుగా అల్లుకుంటూ తల వూపింది వెంకటలక్ష్మి. మరిక వెంకటలక్ష్మికి ఆలోచించే అవకాశం ఇవ్వ కుండా ఉక్కిరిబిక్కిరి చేశాడు నారాయణ. మల్లేశు ఊరి నుండి వచ్చేక వివరాలన్నీ కనుక్కొని తాను కూడా వెంకటలక్ష్మిని ఆ ఊరు తీసుకెళ్ళాలను కుంటున్నట్లు తెలియచేశాడు నారాయణ. సాధ్యమై నంత తొందరలో తమకు కూడా రిజిష్టరు చేయించ మని కోరాడు.

గుజరాత్ రాష్ట్రంలోని ఆనంద్‌నగరంలో అవసరం ఎక్కువగానే ఉంది. విదేశాల నుంచి పిల్ల లకోసం వస్తున్న జంటల సంఖ్య పెరుగుతున్న కొద్దీ వాళ్ళ కోసం పిల్లల్ని కనిపెట్టే పేద తల్లుల కోసం ఆ హాస్పిటల్ ద్వారాలు తెరిచే ఉంటాయి.

తొందరగానే వెంకటలక్ష్మికి పిలుపు వచ్చింది. ఊళ్ళో వాళ్ళ తమ్ముడి దగ్గర ఉన్న తల్లిని సాయానికి పిలిపించుకున్నాడు నారాయణ. పిల్లల బాధ్యత అత్తకి అప్పగించి కళ్ళనిండా నీళ్ళతో, గుండె నిండా బరువుతో వెంకటలక్ష్మి నారాయణ వెంట బయల్దేరింది.

రైలు దిగగానే ఆ వూర్లోనే ఉన్న మల్లేశు తమ్ముడు వీళ్ళిద్దరినీ కలుసుకుని ముందు ఇంటికి తీసుకుపోయి నాస్తా, టీ ఇప్పించి తర్వాత హాస్పట ల్‌కి తీసుకువెళ్ళాడు.

హాస్పిటల్ మెట్లెక్కుతుంటే వెంకటలక్ష్మి గుండె దడదడలాడింది. వెనక్కి పారిపోతేనో అనే ఆలో చన వచ్చి ఆగిపోయింది. నారాయణ వెనక్కి తిరిగి ఆమె చేయి అందుకుని 'మరేం పర్లేదు రాయే' అంటూ ముందుకు నడిచాడు. స్కూలు డ్రెస్ వేసు కుని ఆటోలో బడికిపోతూ తనకి టాటా చెబుతు న్నట్లు తన పిల్లల్ని కళ్ళ ముందు ఊహల్లోకి తెచ్చు కుని ధైర్యంగా లోపలికి అడుగుపెట్టింది.

వెంకట లక్ష్మిని వెంటనే అడ్మిట్ చేసుకుని వరస మీద రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు, ఒకటేమిటీ రకరకాల పరీక్షలతో హడావిడి ప్రారంభమైంది. చూలు కడు తుందా లేదా అని పాడి ఆవుని కొనుక్కునేటపుడు చేసే పరీక్షల్లా తోచి వెంకటలక్ష్మికి ఇబ్బందిగా అని పించింది.

ఓ వారం రోజులపాటు పరీక్షలన్నీ చేసి వెంకట లక్ష్మి ఆరోగ్యవంతురాలని నిర్ధారించుకున్నారు. ప్రత్యేక రూమ్‌లో గర్భం నిర్ధారణ అయ్యేవరకు ఉంచారు. నారాయణని దగ్గర్లో వున్న వసతిగృహా నికి వెళ్లమన్నారు. అపుడప్పుడు మాత్రం నారా యణ వచ్చి వెంకటలక్ష్మికి ధైర్యం చెప్పి వెళ్ళేవాడు. తర్వాత హాస్పిటల్ వారు మేం జాగ్రత్తగా చూసు కుంటామని నారాయణని ఊరికి పంపించారు.

రోజూ వచ్చి తన దగ్గర కాసేపు కూర్చుని తర్వాత డాక్టరుతో మాట్లాడే విదేశీ జంటని చూస్తుంటే వెంకటలక్ష్మికి మొదట్లో చాలా చికాకుగా ఉండేది. చూడి ఆవుని కనిపెట్టుకు చూస్తున్న యజ మానుల్లాగే కనిపించేవారు వాళ్ళు. తర్వాత ఆ విదేశీ వనిత శరీరంలో లోపం వల్ల గర్భం ధరించలే దనే విషయం తెలుసుకుని కొంచెం సమాధానప డింది. కానీ తన పిల్లల్ని దూరం చేసినందుకు కోపం పోలేదు.

వాంతులు, వికారంతో లేవలేక సతమవుతున్న ప్పుడు, వీళ్ళ కోసం తన శరీరాన్ని ప్రాణాన్ని ఎందుకు పణంగా పెట్టాలి అనే బాధ ఆమెని వెన్నంటే వుండేది. హాస్పిటల్‌లో లేవలేని వాళ్ళ ఆలనాపాలనా చూడటం, వంట గదిలో సాయం చేయటం, తోటపని లాంటి పనులు చేస్తుండటమే తప్ప పెద్దగా బరువు పన్లేమీ చేసేది ఉండదు.

నిండు గర్భిణులు బరువుగా తిరగటం చూస్తుంటే పేదరికం వల్లనే కదా తనలాంటి వాళ్ళంతా ఇలా ఇక్కడ చేరారు అనే ఆలోచన వచ్చి వారి మీద జాలి కలిగేది. వాళ్ళంతా అప్పుడప్పుడు ఒకరినొకరు ఓదార్చుకునేవారు.

టైము ప్రకారం తిండీ మందులూ వంటబట్టి వెంకటలక్ష్మి చురుకుగా ఆరోగ్యంగా తయారైంది. కాని మనసులో పిల్లల ధ్యాస వదిలేది కాదు.

ఉదయాన్నే గుడ్డూ, పాలు తీసుకుంటున్న ప్పుడు పాలంటే స్వరూపకి ఎంత ఇష్టమో, ఎప్పు డన్నా ఒక రూపాయి మిగిలినా ఆ పిల్లకి పాలుకొని తాగిపించేది. సూరికి మాత్రం గుడ్డంటే ఎంత ప్రాణమో! గుడ్డు ఉడికించి పెడితే చిన్న చిన్న ముక్కే కొరికి తింటూ కూర్చునే వాడు. అలాంట పుడు వాళ్ళ ముఖాలు ఎంత ఆనందంగా ఉండేవో! పిల్లల్ని తలచుకుని అట్టాగే కూర్చుండిపోయేది.

''ఏందే లచ్చిమీ! బిడ్డలు యాదికొచ్చిన్రా?'' మల్లేశు పెళ్ళాం కనకమో, మరొకరో పలకరించే వాళ్ళు.

మూడు నాలుగు నెలలు పోయాక వచ్చిన నారాయణ భార్య వెంకటలక్ష్మి బుగ్గలు సవరిసూ ''వెంకటీ! తిండి బాగా వంటపట్టింది, కోమట్లా దొరసాని లెక్కాగొడ్తున్నవే'' అంటూ ముఖంలోకి చూస్తూ మురిసిపోయాడు.

'అవుమల్ల దొరబిడ్డని మోస్తున్న గందా. గొడ్డుని మేపినట్లు మేపుతున్నారు. మరింకెట్లా ఉంటా'' మనసులో అనుకుని ''బిడ్డలెట్ల ఉన్నార య్యా, ఇస్కూలుకు పోతున్నారా? మీయమ్మని గిట్టా సతాయించట్లేదు కదా? ఈ పాలి వచ్చినపుడు ఆ పిల్లని తోలుకురా చూడాలని వుంది'' అంది కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి ఆమె కళ్ళల్లో.

మల్లేశు ఆమెని జాలిగా చూస్తూ అన్నాడు ''అందరం ఈడకే వచ్చేయాలనుకుంటున్నామే. ఏడున్నా ఆటో నడపడమో, కూలో నాలో చేస్తేనే కదా జరిగేది. మనలాంటోల్లకి ఏడ కూడు దొరికితే అదే మనూరు. మల్లేశు తమ్ముని కనుక్కున్న. ఆడు పని చేసే కార్ఖానాలో పనోళ్ళు కావాల్నట. అందుకే వచ్చిన ఇయాల్ రేపో ఆడకిపోయి పని దొరికితే అల్లని తోలుకొస్తా. ఈలోగా ఏ బస్తీలనన్నా ఇల్లు గిట్టా ఎతుకులాడతామని ఆడికే చెప్పినా''

వెంకటలక్ష్మి ముఖం చాటంత అయింది. 'అందరం ఈడనే కలోగంజో తాగి బతకొచ్చు' మనసులోనే అనుకుంది. ''పురుడైనంక ఈడనే ఆయాలెక్కని పనిచేయొచ్చునంట.నెలనెలా జీతం లెక్కన ఇస్తురని కనకం చెప్పింది. అట్ల నేను ఈడే పని చేస్త. పైసలు జమ చేసి సూరిని, స్వరూపని మంచిగా చదివించోచ్చు'' పిల్లల భవిష్యత్తుని కళ్ళ లోకి తెచ్చుకుంటూ అంది.

''నిజమేనే. బిడ్డ పుట్టినంక వచ్చే పైసల్తో గొడ్డో గోదా కొనుక్కుని ఈడే సెటిలైపోదాం'' అన్నాడు నారాయణ.

చూస్తుండగానే నెలలు గడిచిపోయాయి. నారాయణ పిల్లల్ని తెచ్చేశాడు. కార్ఖానాలో పనికి కుదిరాడు. వెంకటలక్ష్మి పోరుతో సూరిని, స్వరూ పని సర్కారు స్కూల్లో చేర్చాడు. వెంకటలక్ష్మి పుర డయ్యే వరకూ తల్లిని కూడా తనతో వెంట బెట్టుకు వచ్చాడు.

నెలలు నిండుతున్న కొద్దీ వెంకటలక్ష్మి బరు వుగా తిరుగుతూ ఎంత తొందరగా ఈ బరువు దిగుతుందా అని రోజులు లెక్కబెట్టసాగింది. సూరీ, స్వరూప కడుపుల ఉన్నప్పుడు పొట్టలో బిడ్డ తంతే ఒక వైపు బాధ కలిగినా కొంత మురిపెంగా వుండేది. ఇప్పుడు ఒక్కోసారి విసుగు కలిగేది.

మొత్తం మీద ఎలా అయితేనేం నెలలు నిండి నొప్పులు మొదలయ్యాయి. లేబర్ రూములో వెంకట లక్ష్మిని తీసుకెళ్తుంటే విదేశీ జంట ఆతృతగా చూస్తూ నిలబడ్డారు. ''వీళ్ళ కోసం ప్రాణాలకి తెగించి ఈ బరువు మోసి ప్రాణం పోతుంది. ఈ నొప్పుల్ని నేనెందుకు భరించాలి'' అని చిర్రెత్తుకొచ్చి వాళ్ళ వైపు నిరసనగా చూసింది.

వెంకటలక్ష్మికి పండంటి దొరబిడ్డ పుట్టాడు. ఆ బిడ్డని చూడగానే ఒక నిమిషం ఆమెకి మమకారం కలిగింది. మళ్ళీ అంతలోనే రేప్పొద్దున వీడెక్కడో, నేనెక్కడో ఎందుకని ప్రేమను పంచుకోవటం అని ముఖం తిప్పేసుకుంది. ఆ విదేశీ జంట బిడ్డని అపు రూపంగా చూస్తుంటే 'పోనీలే, తను పడిన శ్రమ వాళ్ళకి ఆనందం పంచింది' అని అలసటగా కళ్ళు మూసుకుంది.

బిడ్డ ఆరోగ్యంగా ఉండేసరికి విదేశీ జంట అన్ని ఫార్మాలిటీలు పూర్తి చేసుకుని వారం పదిరోజులకు తీసుకుని వెళ్లిపోయారు. బిడ్డని తీసుకుపోతుంటే వెంకట లక్ష్మికి గుండెలో ఏమూలో చిన్న కదలిక. తెంచుకుపోయిన తల్లిపేగు కలుక్కుమంది. కళ్ళు నీళ్ళతో నిండాయి. మాతృప్రేమకేమో గుండెలు భారమయ్యాయి. పాలు ఇంకిపోవడానికి డాక్టరు ఇంజక్షను చేసిన చోట చురుక్కుమంది. నెల రోజుల కల్లా వెంకటలక్ష్మి తేలిగ్గా తిరగడంతో ఆమె హాస్పి టల్లోనే, కాబోయే తల్లుల ఆలనాపాలనా చూసేందుకు ఆయాగా జీతానికి కుదిరింది.

ఒక్కోసారి బిడ్డ ముఖం కళ్ళల్లో మెదిలినా తన పిల్లల సంరక్షణా, హాస్పిటల్‌లో పనితో మామూ లుగా అయిపోయింది వెంకటలక్ష్మి. హాస్పిటల్ వారు ఇచ్చిన సొమ్ముతో మేదరబస్తీలో ఒక చిన్న గుడిసె కొనుక్కున్నారు. కార్ఖానా నుండి వచ్చాక బస్తీ మొగలో సాయంత్రం పూట చిన్న కూరగా యల బండి కూడా పెట్టుకున్నాడు నారాయణ.

తాను చేసిన పని కుటుంబాన్ని గట్టుకి చేర్చిందిలే ఇంక రోజులు ఇలా గడిచిపోతే చాలు అని సంతృప్తి పడింది వెంకటలక్ష్మి. ఒక ఐదారు నెలలు గడిచాక హాస్పటల్ హాస్టల్‌లో పనిచేసు కుంటున్న వెంకటలక్ష్మికి దగ్గరికి కనకం వచ్చి ''నిన్ను డాక్టరమ్మ హాస్పిటల్‌కి రమ్మని కబురం పారు'' అని చెప్పింది.

''అక్కడ నాకేమి పని. ఎందుకు పిలిచారో'' అనుకుంటూ ఔట్‌పేషంటు వార్డుకి వెళ్ళింది. అక్కడ నారాయణని, అతనితో ఉన్న మరో విదేశీ జంటనీ చూడగానే చటుక్కున ఆగిపోయింది. విషయం కొంత అర్థమయింది వెంకటలక్ష్మికి. ఆమెని చూడగానే నారాయణ ''రా లక్ష్మి! డాక్టరు నీతో మాట్లాడటానికి పిలిచారు'' అంటూ దగ్గరికి వచ్చి దిమ్మెరపోయి నిల్చున్న వెంకటలక్ష్మి చేతిని పట్టుకుని డాక్టరు రూములోకి నడిచారు.

వెనక్కి ఒక పరుగున పారిపోవాలని వెంకట లక్ష్మికి ఉంది. కానీ కాళ్ళు దిమ్మ కట్టి పాతిపె ట్టేసినట్టుగా అయిపోయాయి. కట్టు కొయ్యకి కట్టిన ఆవు గింగిరాలు పోతున్నట్లు మనసు కింకపెడ్తోంది.

★